# పరాజిత

"[illegible] బ్యాగ్ తలమీదే వుంచండి. ఆకలేస్తే, పళ్ళరసం కొద్దిగా ఇవ్వండి. మళ్ళా గంటన్నరకు వస్తాను. ఈలోగా మా నర్స్ నో సారి పంపిస్తాను. పాప టెంపరేచర్ మాత్రం ప్రతి అరగంటకూ నోట్ చేసి పెట్టండి'' అని చెప్పి డాక్టర్ వెళ్ళి కారులో కూర్చున్నాడు. కారు కదిలి పోయింది. వింటున్న విజయ, మాధవ రావు మొహాల్లో కత్తివేటుకు నెత్తురు చుక్క లేకుండా పోయింది.

చాలా సీరియస్‌గానే వుంది పాప పరిస్థితి. అందుకే డాక్టర్లు చివరి క్షణంవరకూ [illegible] చెప్పారు. ఒళ్లు తెలియని మగతతో మూలుగుతోంది పాప. బాబ్డ్‌హేర్ అంతా చిందర వందరగా రేగి, లూజు లూజుగా వున్న గౌనులో, అస్తిపంజరంలా మంచానికి అంటుకుపోయి వుంది పాప. ఆ స్థితిలో పాపను చూస్తుంటే, ఇద్దరి హృదయాలూ బ్రద్దలై పోతున్నాయి. ఎవరికి వారుగా రెండవ మనిషి అధైర్యపడతారేమో నన్న భయంతో, దుఃఖాన్ని లోలోపల అణుచుకుంటున్నారు.

''పాప బ్రతుకుతుందంటారా?'' లోలోపల దుఃఖాన్ని అణచి పెట్టుకుంటూ అడిగింది విజయ.

''ఛ....ఛ....అదేం అనుమానం! డాక్టరుగారు చాలా పవర్‌ఫుల్ మెడిసిన్స్ వాడుతున్నారు. మరేమీ ఫర్వాలేదన్నారు కూడాను!'' పళ్ళ భీకరానికి అలా అన్నాడే గానీ, మాధవరావుకు కూడా ''పాప బ్రతకటం కష్టం'' అన్న సంగతి పూర్తిగా తెలుసు. అతగాడి పితృహృదయం ఎవరో నొక్కివేస్తున్నట్లు గిలగిలలాడి పోతోందీ క్షణంలోనూ.

''నా కాకలిగాలేదు. మీరు వెళ్ళి భోంచేసి రాండి. డైనింగ్ టేబిల్ మీద అన్నీ వున్నాయి'' అంది విజయ పాప మంచం దగ్గరగా ఈజీచేర్ లాక్కుని కూర్చుంటూ.

''నాకూ ఆకలిగా లేదు. అలా వెళ్లి ఓ సిగరెట్ ప్యాకెట్టు కొనుక్కుని, మా స్నేహితుడు మూర్తినీ, వాళ్ళమ్మనూ పిల్చుకు వస్తాను. ఆమెవుంటే నీకు కాస్త






ధైర్యంగా వుంటుంది!" అంటూనే బయటకు వెళ్ళిపోయాడు. నిజానికి అతగాడికి మృత్యు గహ్వరంలో పడుకుని వున్న పాపను చూస్తూ వుండలేననిపిస్తోంది. ఏ అర్థరాత్రి వేళో పాప కేదేనా ప్రమాదం జరిగితే... విజయ పరిస్థితి ఏమౌతుందో నన్న భయంగానూ వుంది. ముందు జాగ్రత్తగా ఎవరేనా పెద్దావిడను తోడుంచటం, తనకూ మరో మనిషి తోడుగా వుండటం అవసరమనిపిస్తోంది...

విజయ మారు పలకలేదు. ఇలా ఒంటరిగా వదలి భర్త కాస్సేపలా వెళ్ళటమే మంచిదనిపిస్తోంది. అందాకా అణచిపెట్టుకుని వున్న దుఃఖం ఒక్కసారిగా పెల్లుబికింది.

"పాపా! నీవు బ్రతకవని నాకు తెలుసు తల్లీ! నీ తల్లి చేసిన పాపానికి నిష్కారణంగా నువ్వు మృత్యువుకు ఎర అవుతున్నావనీ తెలుసు! ఈ బడబాగ్నిని ఎలా దాచుకోను? ఈ చివరి క్షణాలలో మౌనంగా దేవ స్వరూపిణి వయిన నీ ముందయినా హృదయంలోని మాలిన్యం కడిగివేసుకుంటాను!" అనుకుంది. ఒక్కసారిగా ఆమె హృదయ కవాటాలు తెరుచుకున్నాయి. ఒక్కొక్క స్మృతి పేటికలోని సంఘటనలూ దృశ్యలుగా కనిపిస్తూ, స్పృహతెలియని పాపకు ఆ కథను వినిపిస్తున్నాయి.

* * *

విజయ కాలేజీలో చదివే రోజుల్లో ఆమె నవలలూ, కథల పుస్తకాలూ తెగ చదివేది. అసలు పాఠాలకంటే- ఇవే ఎక్కువగా చదువుతూండటం వల్ల ఆ అమ్మాయికి కాలేజీలో ఏ నాడూ ఆవరేజ్ మార్కులకు మించి రాలేదు. అలాగే తెలుగు సినిమాలు తరచూ చూస్తుండేది. ముఖ్యంగా బెంగాలీలో నుంచి అనువదింపబడిన శరత్, బంకిం వగైరా నవలలంటే ఆమెకు ప్రాణం. ముఖ్యంగా ఆ నవలల లోని "సవతి తల్లులు" ఆమె మనసు నాకట్టుకున్నారు. సవతి తల్లి సవతి కొడుకును విపరీతమైన వాత్సల్యంతో చూడటం ఆ సవతి బిడ్డలుకూడా ఆమెపట్ల అత్యంత గౌరవ భావంతో, కన్నతల్లిని మరిపించ గలిగినట్లు ప్రవర్తించటం విజయను చాలా ప్రభావితం చేశాయి.

అయితే చాలా చాలా తెలుగు సినిమాలలో, కొన్ని చారిత్రాత్మక గాథలలో, జానపద గాథలలో సవతి తల్లిని ఓ బ్రహ్మ రాక్షసిగా చిత్రించి, ఆమె సవతి బిడ్డలను చంపించటానికైనా వెనుదీయని నరరూప రాక్షసిగా నిరూపించారు. అలాటివి చూచినప్పుడూ, చదివినప్పుడూ, విన్నప్పుడూ విజయకు తగని కంపరం కలిగేది.

"ఆమె స్త్రీ కాదా? ఆమెకు మాత్రం హృదయం వుండదా? ఏమీ ఎరుగని పసి పిల్లలపట్ల ఆమె ఎందుకలా ప్రవర్తిస్తుంది? ఇదంతా అబద్ధపు ప్రచారం" అని తనకు తాను నచ్చచెప్పుకొనేది. స్నేహితురాళ్ళతో వాదించేది.

ఆమె హృదయ ఫలకం మీద శాశ్వతంగా ముద్ర వేసుకున్న సంఘటన ఒకటి జరిగింది. ఆమె హైస్కూల్లో చదువుకుంటున్న రోజుల్లో, మాస్టారుగా ఉన్న కామేశ్వరరావు భార్యఐదోమారు బిడ్డను ప్రసవించి చనిపోయింది. పెద్దమ్మాయి కాత్యాయని విజయతోబాటు ఫోర్తుఫారం చదువు తోంది. కామేశ్వరరావుకు ఇంట్లో వండి పెట్టే దిక్కులేకో, పసిపిల్లలను చూచే బాధ్యత నెత్తిన వేసుకోలేకో, లేక విషయ వాంఛలు చావకో, మొత్తంమీద ఎలాగైతే నేం, చాలామంది శ్రేయోభిలాషులమాటలు పెడచెవిని బెట్టి మళ్ళీ వివాహం చేసుకున్నాడు.

"మా పిన్ని మా ఇంటికి వచ్చింది. ఏమీ మంచిది కాదు. ఇంతింత కళ్ళు చేసుకుని మమ్మల్నందర్నీ పులుకూ, పులుకూ చూస్తోంది!" అంది కాత్యాయని ఆరోజు స్కూల్లో. విజయకు చివుక్కుమనిపించింది. నిన్న మొన్న వచ్చిన ఆ సవతి తల్లిమీద అప్పుడే ఈ పిల్ల కెందు కింత ద్వేషం? బహుశా అది ఇరుగు, పొరుగులూ, బంధువులూ కల్పించినదై వుండవచ్చు అనుకుంది. పనిమాలా కాత్యాయని తోబాటు వాళ్ళింటికి వెళ్ళి, ఆమెను చూచి వచ్చింది. చిరునవ్వుతో, అన్ని పనులూ చక్కబెట్టుకుంటున్న ఆమెను ద్వేషించట మెందుకో బోధ పడలేదు విజయకు.

కానీ, హైస్కూలు చదువు ముగిసే లోగా, కామేశ్వరరావు సంసారం రచ్చ

"చా? తెలుగు సినిమాలలో, కొన్ని చారిత్రాత్మక గాథలలో సవతి తల్లిని ఓ ?హ్మరాక్షసిగా చిత్రించి, ఆమె సవతి బిడ్డలను చంపించడానికైనా వెనుదీయని ?రరూప రాక్షసిగా నిరూపించారు. సవతి తల్లి మాత్రం స్త్రీ గాదా? ఆమెకు మ?తం హృదయం వుండదా? ఏమీ ఎరుగని పసిపిల్లల పట్ల ఆమె ఎందుకలా ?వర్తిస్తుంది?"

పవని నిర్మల ప్రభావతి

కెక్కింది. సవతితల్లి బిడ్డల్ని ?పుకు తింటోందనీ, పిల్లలకూ, తనకూ ?డా సుఖమూ, శాంతీ పోయాయనీ, తను పెళ్ళాడి పొరపాటు చేశాననీ, వస్తారే పదిమందితో చెప్పుకోవటం ప్రా?భించాడు. విజయ ఏదో పొకు పెట్టుకుని మళ్లీ ఆమెను చూడటానికి వెళ్ళింది. ఈ?ారు ఆమె లోగా తను చూచిన స్త్రీ ?దని పించింది. అయిందానికీ, కానిదానికీ ?చిర [illegible] విజయముందే చిన పిల్ల [illegible] ?ంది. "వెధవ ?జ్జు! [illegible] తోశారు మా వా?.... ఈ గుంటలా వచ్చినా బావుణ్ణు! ఈ వయసులో ఈయనగారికి పెళ్లి తకు?వైపోలేదు. నా గొంతుకోశాడు!" ?ాటి గొంతుకు పెద్దగానే అంటోంది!

విజయ విభ్రాంతపోయింది. ఆ?లో ఈ మార్పు ఎందుకొచ్చింది? ?గు [illegible]లూ, బంధువులూ "నువ్వు ?వతి తల్లివి" అని పదేపదే గుర్తుచే?టం వల్లా ఆమె పుట్టింటివారు ఆమెకు ?దే పదే సవతి బిడ్డలమీద ద్వేషం ?ారి పోయటంవల్లా? ఏమో! అది అంతు తెలియని సమస్యగానే మిగిలిపోయింది ?యమనులో. దానితోబాటు...."నేనే ?వతి తల్లినయితే, ఆ బిడ్డలను ప్రాణాధి?గా చూచుకొంటాను! వాళ్ల హృదయా?లో కన్నతల్లిని మించిన స్థానం ఆక్రమి?చుకుంటాను. నా భర్తకూగానీ, బిడ్డలకు?నీ, లోకానికిగానీ, నాకుగానీ, ఏ క్షణంలో?నూ నేను సవతితల్లినన్న ఆలోచన ?ఖ మాత్రం రానివ్వను!" అనే భావ?ా, నిశ్చయమూ పెరిగి పెద్దవై పోయాయి.

కాలేజి చదువులో ఆఖరి పై?ావి పిల్లను త్వరగా పెళ్లిచేయటమే ?ంచి దనిపించింది విజయ తలిదండ్రులకు. భోజనానికి లోటు లేకపోయినా, ఆట్టే ఆస్తిపరులు కారు విజయ పుట్టింటివారు. ఐదారు సంబంధాలు చూస్తే కట్నం ఆకాశాన్నంటుతోంది.

మాధవరావు లెక్చరరు. అతగాడికి పెళ్లై ఎనిమిదేళ్లు దాటింది. పెద్ద పాపకు ఆరేళ్ళు. రెండోపాపకు నాలుగేళ్ళు. మూడోసారి గర్భిణిగా వుండి, ఏదో వాతం వచ్చి అతగాడి భార్య చనిపోయింది. ఎందరు చెప్పినా మాధవరావు రెండేళ్ళపాటు వివాహ ప్రసక్తి తేలేదు, పిల్లలకు వండిపెట్టటానికీ వాళ్ళ పనులు చూడటానికీ ఆయాను ఏర్పాటుగేసి, తను కాలేజీకి వెళ్ళేవాడు. కానీ రానురాను పిల్లల విషయంలో ఆయా శ్రద్ధ చూపటం లేదనీ, వాళ్ళకోసం తను తెచ్చే బిస్కట్లు, హార్లిక్స్, వంట సామానులూ ఆమె దొంగతనంగా తన ఇంటికి చేరవేసు కొంటోందని తెలిసిపోయింది. ఓ రోజు పెద్దపాప రమ చెవి రింగులు లాగాలని ప్రయత్నిస్తే, ఆ పాప కేకలు పెట్టిందని, పాప పీక పట్టుకుంది. సమయానికి పక్కింటి వారెవరోచూచి, అడుకో బట్టి సరిపోయిందిగానీ, లేకుంటే బంగారు రింగులకోసం బలి అయిపోయేది రమ. ఈ సంఘటనతో మాధవరావు బెదిరిపోయాడు. తను ప్రాణాధికంగా ప్రేమించే పిల్లల విషయంలో ఏ అన్యాయిత్యమూ సహించలేడతగాడు. ఇంట్లో పిల్లల సంరక్షణకు "తన" దంటూ ఓ వ్యక్తి వుండటం ఎంతేనా అవసరమనిపించింది. అయితే ఆమె తన పిల్లలకు ఏలాటి కష్టమూ కలిగించకూడదు,

పెళ్లిళ్ళ పేరయ్య ఈ సంబంధం గురించి చెప్పినప్పుడు విజయ తల్లిదండ్రులు ఆట్టే ఇష్టపడలేదు. రెండో పెళ్ళివాడికి, ఇద్దరు బిడ్డల బాధ్యతతో సహా విజయను ఇవ్వటం మనస్కరించ లేదు. కానీ విజయ ఎగిరి గంతేసి ఒప్పుకుంది. నేను మాధవరావునే చేసుకుంటానని మంకు పట్టు పట్టింది. మొదట్లో విజయకు మతిపోయిందనుకున్నా, మాధవరావులా ఆస్తీ, ఉద్యోగమూ వున్న అల్లుణ్ణి తాము తేలేమని సరిపెట్టుకున్నారు విజయ తలిదండ్రులు. నెల రోజుల్లోపలే విజయ మాధవరావు అర్ధాంగిగా మారిపోయింది. మొదటిరాత్రి మాధవరావు, ఏదో వెర్రి ఆనందం అనుభవిద్దామన్న తొందర పాటుతో ప్రవర్తించ లేదు. ఓ స్నేహితురాలిలా విజయను దగ్గర కూర్చో బెట్టుకున్నాడు.

"చూడు విజయా! నీ కిది తొలి అనుభవం. కానీ నా కిలాటి రాత్రులు చాలా గడిచిపోయాయి. ఆమెను నేను మర్చిపోలేను....అలా అని నీకు ద్రోహం చెయ్యను. నన్ను నమ్ముకుని వచ్చిన నిన్ను సంపూర్ణంగా ప్రేమిస్తాను. కానీ నేను నిన్ను కోరే దొక్కటే. తల్లిని కోల్పోయిన బిడ్డలు రమ, ఉమ. వాళ్ళిద్దరూ నీ కెలాటి ద్రోహమూ చేయలేదు. చేయబోరు కూడాను. తల్లిని కోల్పోయిన నేరమొకటే వారు చేసిన పాపమైతే, దానికేదేనా శిక్ష అంటూ వుంటే, అది నాకు వేస్తే, సంతోషంగా భరిస్తాను. కానీ అభం శుభం ఎరుగని పిల్లలను మాత్రం ద్వేషించకు. వాళ్ళిద్దరి హృదయాలలో నువ్వు తల్లిగా స్థానం ఆక్రమించుకో గలిగిన నాడు.... నా అణువణువులోనూ నువ్వు నిలచిపోగలవు!" అని చెప్పాడు.

విజయ అతగాడి భయాన్ని అర్థం చేసుకుంది.

"మీరు నిశ్చింతగా వుండండి." అని భరోసా ఇచ్చింది.

మొదట వారం, పదిరోజులు పిల్లలు విజయ దగ్గరగా రావటానికి భయపడ్డారు. బెరుకుగా వచ్చినా, కాస్సేపుండి, తిరిగి మాధవరావు దగ్గరకు వెళ్లేవాళ్ళు.

విజయ తన ఆలోచనలన్నిటినీ ఆచరణలో పెట్టటం ప్రారంభించింది. పిల్లల కిష్టమైన రంగురంగుల బొమ్మల పుస్తకాలు ముందేసుకు కూర్చుని కథలు చెప్పటం ప్రారంభించింది. చక్కగా జడలు వెయ్యటం, ముస్తాబు చెయ్యటం.... "మా ఉమ మంచిది. బంగారు తల్లి...." అంటూ, "మా రమ బంగారు కొండ .... నన్ను అమ్మా అంటుంది." అంటూ పిల్లల హృదయాలలో తల్లిని గురించిన ఆలోచనలు మెల్లిగా తొలగిస్తూ, తనపట్ల గురి, నిర్భయమూ ఏర్పడేలా చేసుకుంది....

మొదట్లో "పిన్నీ" అంటున్న పిల్లలు "అమ్మా" అని పిలవటానికి అలవాటు పడ్డారు.

మాధవరావు, రెండు నెలలపాటు (విజయ గమనిస్తోందని తెలుసుకోకుండా) పిల్లలపట్ల ఆమె ప్రవర్తనను జాగ్రత్తగా పరిశీలించాడు. గత రెండుమూడేళ్ళుగా పిల్లలలో లేని ఉత్సాహం, హుషారూ జీవకళ తిరిగి ఈనాడు చోటు చేసుకుంటున్నట్లు గ్రహించాడు.

"నాన్నా! మనందరం సినిమాకి పోదామని చెప్పింది అమ్మ!" అంటూ రమ వస్తుందొకరోజు....

"అలాగే! తప్పుతుందా! మీ అమ్మ ఆర్డర్ మరి!" అంటూ అతగాడు నవ్వుతూ.

"నాన్నా! నా పుట్టినరోజు పండగకు మంచి గౌను కుట్టిస్తుందిట అమ్మ!" అంటుంది ఉమ తళాకీగా ఎగురుతూ.

"ఓ. కే! నువ్వూ మీ అమ్మా షాపుకి వెళ్ళి తెచ్చుకోండి!" అనేస్తాడు.

అతగాడి కిప్పుడు నిశ్చింతగా వుంది. పిల్లలిద్దరూ కాన్వెంటుకు వెడుతున్నారు. క్రమబద్ధంగా పెరుగుతున్నారు. ఆనందంగా వున్నారు.... విజయకూ హాయిగా వుంది. సిరిసంపదలతో కూడిన సంసారం. తనను ప్రాణాధికంగా ప్రేమించే భర్త. చుట్టుపక్కలవారుకూడా "విజయా! సవతితల్లి అనిపించటం లేదమ్మా! పిల్లలు ఆరోగ్యంగా హాయిగా వున్నారు! ఏ లోకంలో వున్నా ఆ తల్లి నిన్ను దీవిస్తుంది!" అంటున్నారు. పిల్లల కసలు స్వంత తల్లి చనిపోయిందన్న గుర్తే లేదు.

విజయా! మా కోలెక్చరర్స్ ఏమంటున్నారో తెలుసా? "నీలాంటి అదృష్టవంతుడు లేడోయ్ మాధవరావ్! రెండో భార్య అయినా నువ్వింత నిశ్చింతగా వున్నావంటే—ఆమె చాలా యోగ్యురాలు. నీ పిల్లలు చేసుకున్న పూజ మంచిది!" అంటూ మాధవరావు గొప్పగా చెబుతూ, ప్రేమగా దగ్గరకు తీసుకుంటుంటే విజయ హృదయం గర్వంతో ఉప్పొంగిపోతుందా క్షణంలో! తను సవతితల్లుల గయ్యాళి కథల్నీ, గాథల్నీ ఒక్కసారిగా కొట్టి పారేయ గలుగుతోంది. జీవితంలో సవతి తల్లి కూడా మనసున్న స్త్రీయేనని నిరూపించ గలుగుతోంది. ఇంకేం కావాలి తనకు.... ఆరునెలలు గిర్రున తిరిగిపోయాయి.

పగలంతా పిల్లలు కాన్వెంటుకూ, మాధవరావు కాలేజికీ వెళతారు. సాయంత్రం ఐదున్నరకు మాధవరావూ, పిల్లలూ స్కూటర్‌మీద వస్తారు. వాళ్ళకు టిఫినూ, కాఫీ, పాలూ అమర్చటమూ, అందరూ కలిసి కాస్సేపు పార్కుకో, సరదాగా షికారుకో పోవటం, రాత్రి ఏడుగంటలకు తిరిగి వచ్చి భోజనాలు చేయటం, పిల్లలు కాస్సేపు చదువుకుని కథ చెప్పమంటే చెప్పటం, తర్వాత పడుకోవటం దినచర్యగా మారి పోయింది.

"పిల్లలిద్దర్నీ మరో బెడ్ రూంలో పడుకోబెడదాం విజయా! మన రూంలో వాళ్ళిద్దరూ పడుకోవటం....ఇబ్బందిగా వుంటుందేమో!" అన్నాడు మాధవరావు మొదటిరోజుల్లో.

ఆ "ఇబ్బంది" అనే మాటలో "నువ్వు వాళ్లిద్దరూ ఇక్కడ పడుకుంటే బాధ పడతావేమో.... నీ కిష్టం లేదేమో!" అన్న శంక దాగివున్నట్లు ధ్వనించింది విజయకు.

"ఒద్దు. ఒద్దు .... పసిపిల్లలు వాళ్లిద్దరూ. ఇందాకా మీ దగ్గర మీ రూంలోనే పడుకోవటం అలవాటైనవాళ్ళు....ఈరోజు నేను వాళ్ళను వేరే రూంలో పడుకోబెడితే, ఆ తేడా స్పష్టంగా తెలుసుకుంటారు. వాళ్ల హృదయాలలో "అర" ఏర్పరచినట్లౌతుంది. కన్నతల్లి అయితే, బిడ్డల్ని అలా తమకు దూరంగా పడుకోబెడుతుందా? ఏ అర్ధరాత్రివేళో, ఏ పీడ కలో వచ్చి భయపడినా, ఇప్పుడిప్పుడే నామీద వాళ్ళకు ఏర్పడుతున్న నమ్మకం సడలిపోతుంది. తల్లిని కోల్పోయినవాళ్లమనే భావం తిరిగి మొదలౌతుంది!" అంది.

ఆమె పిల్లల మనస్తత్వం ఎంత బాగా అర్థం చేసుకోగలిగిందో తెలుసుకోగలిగిన మాధవరావు ఆనందంతో ఉక్కిరిబిక్కిరై పోయాడు. "నా పాలిట దేవతవు" అంటూ ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాడు.

"అమ్మా! కథ చెప్పవూ?" అంటూ విజయకు అటూ ఇటూ వచ్చి పడుకుంటారు పిల్లలు. వాళ్ల కాన్వెంటులో జరిగిన విశేషాలు చెబుతూ పడుకుంటారు. విజయమీదే చేతులువేసి కబుర్లు చెబుతూ చెబుతూ నిద్ర పోతారు! నిద్రపోయాక వాళ్లను తీసి వాళ్ల మంచాలమీద పడుకోబెట్టాలని చూసేది విజయ ...గబుక్కున మేలుకొనేస్తారు! "ఊహూఁ నీ దగ్గరే పడుకుంటామమ్మా!" అంటూ మారాం ప్రారంభిస్తారు.

"అలాగే పడుకోండి!" అని తిరిగి వాళ్ళు నిద్రపోయేవరకూ ఆగి, తర్వాత వాళ్ల మంచాలమీదికి వెళ్ళి పడుకుంటుంది విజయ. కానీ ఆమె కదిలిన అలికిడికే ఇద్దరిలో ఎవరో ఒకరు లేచి, తిరిగి ఆమె

పక్కన వచ్చి పడుకుంటారు. ు రోజూ జరిగే తంతే!

పగలంతా ఇంటి పనులతో, అందరికీ వేళలకన్నీ అమర్చటంతో తీరి దొరకదు విజయకు. ఏ ఆలోచనలూ ర ు. కానీ రాత్రివేళ .... ఆ లో చ న లు పురివిప్పు కుంటాయి ఒక్కసారిగా. ప్ర ాంతంగా నిద్రపోతున్న పిల్లలవేపు చూ ంటే.... "ఎంత త్వరగా తల్లిని మర్చి గలిగారు! నన్ను తల్లిగా భావిస్తూ.... ఈ తికి దొరి కిన పెన్నిధి తిరిగి మాయమైపో ుందేమో నన్నంత భయంతో నా మీద తులువేసి పడుకుంటారు పచ్చిపిల్లలు..." న్న జాలీ, ప్రేమ ఉప్పొంగిపోతాయి ఒక్క సారిగా...

మరు నిముషంలో డబుల్ క ్ స్ మీద ఒంటరిగా ఒ త్తిగిలి పడుకునివు మాధవ రావు మీద దృష్టి నిలుస్తుం మెకు.... ప్రశాంతస్వప్న ముఖం. పసిపా ాటి మన స్తత్వం. తనమీద అన్ని ాధ్యతలూ వదిలి నిశ్చింతగా వున్న వ ుసు, ఏ మాత్రం పిలుచిక్కినా తనను సంతోష పరచాలన్న ఆతురత .... కా .... కానీ అక్కడే వస్తోంది చిక్కు!

ఏ క్షణంలో మాధవరావు నని దగ్గ రకు తీ సుకున్నా... ఏ నిము ంలో తా మిద్దరూ వేరుగా ఒకరికొక చేరువ అయినా, తమని అంటిపెట్టుకు న్న పిల్ల లిద్దరిలో ఒకరో, ఇద్దరూనో లే కూర్చుం టారు. ఊహ తెలిసిన పిల్లల ుందు తా మిద్దరూ మంచు ముక్కల్లా మ పోతారు. ఉప్పొంగిన ఆత్మీయత, హ ం , ఒక్క సారిగా చన్నీళ్ళు దిమ్మరించిన చప్పగా చల్లారిపోతాయి! ఆ సమయం అడ్డుగా నిలుస్తున్న పిల్లలమీద చిరాక ఇరువురి లోనూ నరనాళ్ళలో రేకెత్తుత ది!

"నే చెబితే విన్నావు కావు పిల్లలకు బెడ్ రూం వేరుగా వుండా విజయా! ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకా కూడా పిల్లలకూ మనకూ ఒకబెడ్ రూ ుండటం మంచిది కాదు....వాళ్ళ వయ పరిణితి




చెందకుండానే, ఊహలు పరిణితి చెంది పోతాయి ఇలా అయితే!" అంటూ మంద లించి, ఆ నిరుత్సాహంనుంచి కోలు కొంటాడు మాధవరావు.

కానీ విజయ మనస్థితి? ఎవరేమం టుంది? ఈ రోజు తన సుఖంకోసం .... పిల్లలని దూరంగా వేరుగా పడుకోబెట్టి... వాళ్ళ దృష్టిలో, లోకం దృష్టిలో, చివరకు మాధవరావు దృష్టిలో తను స్వార్థపూరిత రాలు కావటమా? లేక ఇలా మరిగే కోరిక లను, అదుపులో పెట్టుకొనే ప్రయత్నంలో, ఆ సంఘర్షణలో, సన్నసన్న నిప్పురవ్వల్లా పిల్లలమీద రేగుతున్న కోపాన్ని, ద్వేషాన్ని దావాగ్నిలా దాచుకోవటమా? అన్నది తేల్చుకోలేక పోతోందామె.

ఆ మర్నాడు తెల్లవారేక, పిల్ల లిద్దరి పనుల్లో మామూలుగా రోజూ చూపగలిగి నంత ఆప్యాయత, ఆరాటమూ చూపలేక పోతోంది విజయ....

తనలో మార్పు వస్తోందా? తను నిజంగా సవతి తల్లిగా మారిపోతుందా? ఇందాకా తనని పొగడిన నోళ్లే తనని విమర్శించేలా, మాధవరావు దురదృష్టానికి సానుభూతి చూపేలా మార్చుకోబోతుందా! తనే పుక్కిట పురాణాలంటూ త్రోసివేసిన సవతి తల్లుల కథ లన్నింటినీ తిరిగి తానే నిజాలని నిరూపించబోతోందా? ఆ సవతి తల్లుల జాబితాలోకే తన పేరూ చేర్చుకో బోతోందా?

విజయకు తల పగిలిపోతోందీ ఆలో చనలతో. ఆ విసుగుకో తమ తమ పుస్త కాలు బాగ్ లో సర్దివుమంటే "ఏళ్లొస్తు న్నాయి. నీ పుస్తకాలు నువ్వు సర్దుకో లేవూ?" అంటూ కోప్పడింది. ఊహించని, అలవాటులేని పరిణామానికి రమ బిత్తర పోయి గబగబ పుస్తకాలు సర్దుకొంది ....

"నా పుస్తకాల బేగ్ జిప్ చిరిగి పోయిందమ్మా! కుట్టివ్వవూ?" అంటూ వచ్చిన ఉమను,

"అంత ఖరీదుపెట్టి కొన్న బేగ్, జిప్ అప్పుడే పాడుచేశావూ?" అంటూ చెవి మెలేసింది. భయపడిపోయిన ఉమ ఏడుస్తూ మాధవరావు దగ్గరకు పరుగెత్తింది....

మాధవరావుకు రాత్రి మనస్థితి ఆ క్షణం లోనే మాయమౌతుంది. కారణం అతగాడు కొన్ని అనుభవాలు చవిచూచినవాడు. అను భవాల కోసం తాపత్రయపడే వయసుదాటిన వాడు. తనలోని కోర్కెలను పిల్లలకోసం, వారి సుఖశాంతుల కోసం అణుచుకోవటం అలవర్చుకున్నవాడు.

విజయకు తన తప్పేమిటో తెలిసి వచ్చింది. ఉమని ఎత్తుకుని బుజ్జగిస్తూ వంట ఇంట్లోకి వచ్చిన మాధవరావు మొహం క్షణకాలం చూడలేకపోయింది.



"నాకేమిటో ఒంట్లో బాగలేదీ రోజు. జ్వరం వచ్చేటా వుంది. పిల్లలిద్దరూ విసిగిస్తే..ఎంచెయ్యను? విసుక్కున్నాను!" అంది సంజాయిషీ చెబుతున్నట్లు....

మాధవరావు కంగారుగా ఉమను దించి, విజయనుదురు పట్టుకుని చూస్తూ, "జ్వరం రాలేదుగానీ, నీరసంగా వున్నట్లున్నావ్ విజయా! విశ్రాంతి తీసుకోలేకపోయావు? హోటల్ నుంచి కారియర్లు తెప్పించేస్తాను. నువ్వేమీ పని చెయ్యొద్దు. ఉమా! రమా! అమ్మకు ఒంట్లో బాగాలేదమ్మా! విసిగిస్తే ఎలా!" అంటూ పిల్లలిద్దర్నీ ఓదార్చాడు.

"అమ్మా! జబ్బుగా వుందా? చచ్చిపోతావా?" అంది ఉమ భయంగా చూస్తూ. ఆ పాపలో-స్వంత తల్లికి జబ్బుగావుందని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళటం, ఆమె చనిపోయిందనటం, తిరిగి ఆమె మరి కనిపించకపోవటం, తెరలు తెరలుగా గుర్తుకు వచ్చాయల్లే వుంది.

విజయ ఒక్కసారిగా ఉమను పొదివి పట్టుకుంది. "లేదు ఉమా! నాకే జబ్బూ లేదు. నేను చచ్చిపోనమ్మా!" అంది. తిరిగి హుషారుగా లేచి పిల్లల పనులు చూచింది. వాళ్ళూ, మాధవరావూ నవ్వుతూ త్రుళ్ళుతూ స్కూటరుమీద వెడుతుంటే "టాటా!" చెప్పింది....

ఏ రోజు కా రోజు అలాగే జరుగుతోంది ఇంచుమించు. క్షణాలలో విజయను ఏదో భూతం ఆవహిస్తుంది...కాస్సేపయాక అది దిగిపోతుంది....కానీ ఏ రాత్రి కారాత్రి ఆ భూతంపెరిగి పెద్దదౌతోంది! నిశ్చింతగా నిద్రపోతున్న భర్తా పిల్లలూ.... కిటికీలోంచి చూస్తుంటే బయట వెండి పూతలా పరుచుకునివున్న చల్లని వెన్నెలా, ఎదలో ఏవేవో తియ్యని వూహలూ! తను కిటికీ దగ్గర నిల్చున్న అలికిడివిని, మెల్లిగా నిద్ర లేచి వచ్చి, తనని ఆరాటంగా హత్తుకుపోయే మాధవరావూ .... ఎవరో తట్టి లేపినట్టు నిద్రలేచే పిల్లలూ....ఒక్కసారిగా ఆవహించే నిరుత్సాహం....అసంతృప్తీ.... చర్వితచర్వణ మౌతున్నాయి.

అయిందానికీ కాని దానికీ మాధవరావు లేనప్పుడు పిల్లల్ని విసుక్కుంటోంది.... మాధవరావు వున్నప్పుడు పిల్లల్ని మహా ప్రేమగా చూస్తోంది!

ఈ మార్పు పిల్లలు పసికట్టలేదు. కారణం వాళ్ళ లేత హృదయాలలో "అమ్మకు నీరసంగా వుంది. పాపం ఆట్టే విసిగించకండి!" అన్న తండ్రి హెచ్చరికలు - తాము విసిగిస్తే ఈ అమ్మ కూడా దక్కదేమోనన్న భయమూ, ముద్ర వేసుకున్నాయి. ఆమె విసుగుదల, కేవలం అమ్మకు ఒళ్ళు బాగాలేదు కాబట్టి అప్పుడప్పుడూ అరుస్తోందన్న భావాన్నే కలిగించిందిగానీ, తామిద్దరి మూలంగా ఆమె తీవ్రమైన అసంతృప్తికి గురౌతోందని తెలుసుకోలేక పోయారు....

"అదేమంటే సవతి తల్లి తిట్టిందంటారు...." అందో రోజు విజయ పిల్లలని కసురుకుంటూ.... వాళ్ళిద్దరూ దూరంగా ఆడుకోవటానికి వెళ్ళిపోయాక ఆలోచనలో పడింది....

ఎవరంటారు? తన మనసే అంటోంది! తనలోనే భావం వచ్చేసింది!

తను కాలేజీలో సైకాలజీ స్టడీ చేసింది కానీ..జీవితంలో "సెక్స్" జీవితాని కింత ప్రాధాన్యత వుంటుందనుకోలేదు!

కామేశ్వరరావు మాస్టారి భార్య.... మెదట్లో తనల్లానే చాలా ఓర్పుగా ప్రశాంతంగా వున్న మనిషి.... తర్వాత మారిపోయిన కారణం? బహుశా ఇదే అయ్యుంటుంది. భర్త ప్రేమ పరిపూర్ణంగా

తనొక్కర్తే పొందాలనే [..]ంత స్త్రీలో ఇంత బలవత్తరంగావుంటు[ం]ది? అందులో వాటాకొచ్చే సవతి పిల్లలం[టే] - అందుకు అడ్డువచ్చే సవతి పిల్లలంటే ద్వేషం ఏర్పడటంలో ఆశ్చర్యమేముంది?

అలాగే సవతి బిడ్డలకూ, తండ్రి ప్రేమను తమనుంచి దూరం చే[సే] స్త్రీ అంటే, తమ కంటే - ఆ కొత్త[దా]ను తండ్రి ఎక్కువగా ప్రేమిస్తున్నా[డ]నంటే, పసితనంతో కూడిన "జలసీ" ఏర్పడుతుందేమో. అదే సవతితల్లి అం[]టే ద్వేషాన్ని పెంచుతుందేమో!

రోజు రోజుకూ నీరసించటం గమనించిన మాధవరావు డాక్టరుకు చూపించి మందులిప్పించాడ[ు]. ఆమె మనస్సులోని సంఘర్షణ అతగా[ని]కి తెలియదు. ఏమైనా సాయంగా వుం[టు]ందని వాళ్ళమ్మను పిలిపించాడు.

కూతురి కేసి పరిశీలనగా చూచి, ఆమె దినచర్య గమనించిన [వి]జయ తల్లికి విషయమేమిటో చాలా [వ]రకూ బోధపడింది.

"నేం చెబితే విన్నా[వా]? మంకుపట్టు పట్టి చేసుకున్నావు. పోనీ [సు]ఖంతో బాటు వున్నావా? పసిపిల్లలను మె[..]ట్లో అంతగా దగ్గరకు తీస్తే ఇక వదిలిపె[డ]తారా వాళ్ళు? ఏ ముద్దూ ముచ్చటా లేని మ్రోడులాటి బ్రతుకు చేసుకుని నీలో నీ[వు] కుమిలిపోతున్నావు కదూ?

మహ్వెంతగా నెత్తినెక్కి[ం]చుకుని నటించినా. నీ స్వంత బిడ్డలు ఏనాటి[కీ] కారు. కాలేరు వాళ్ళిద్దరూ! నీ స్వంత బి[డ్డ]లే అయితే, రాత్రివేళ మీ సరదాలకు [అడ్డు]గా వున్నారని....ఏనాడూ ద్వేషించలే[వు]. మేమంతా మిమ్మల్ని కనలేదూ, పెం[చలే]దూ,.మాకూ మీకూ వేరే వేరే పడక[గ]దులున్నాయా? ఏనాడేనా ఆ పాకుతో ద[ం]డించామా మిమ్మల్ని?

ఆ పిల్లలకూ అంతే! [ఏ] రోజు తల్లిని కోల్పోయిన దుఃఖం మ[ర్చి]పోవటానికి - ఆ తల్లిని నీలో చూచుకోవాలనే పిచ్చి ఆశతో, నిన్ను అమ్మా అని పిలుస్తూ తృప్తిపడుతున్నారా పిల్లలు! అంతేగానీ వాళ్ళ హృదయాలలో కన్నతల్లి రూపం ఏనాటికీ చెదిరిపోదు! ఏణ్ణర్థం పసిబిడ్డ, ఊహలూ, మాటలూ రాకున్నా, తల్లి చనిపోతే - మరో స్త్రీ దగ్గరకు తీసుకున్నా ఆగకుండా ఏడుస్తారు, తల్లికోసం దిక్కులు చూస్తూ! తల్లి రూపం అంతగా హత్తుకుపోతుంది వాడిలో! అలాగే కన్నబిడ్డను హృదయానికి హత్తుకున్నపుడు కలిగే హాయి, ఎంత సన్నిహితులైన వారి బిడ్డను పొదివి పట్టుకున్నా అనుభూతికి రాదు ఏ స్త్రీకి! అది పేగు తెంచుకు కన్న మమకారం! పేగు తొలుచుక పుట్టిన ఆత్మీయత! ఇద్దరి మధ్యా వున్న సృష్టి రహస్యం అది! ఏడేళ్ళ రమ, ఐదేళ్ళ ఉమ, తమ తల్లి రూపం తొలగించుకొన్నారనే అనుకుంటున్నావా? నిన్ను కన్నతల్లివని నమ్మే భ్రమలోనే వున్నారనుకుంటున్నావా?

పిచ్చిపిల్లా ఒక చేతిలోని చిటికెనవేలికి దెబ్బ తగిలితే బొటనవేలికి నొప్పి పుట్టదు! ఒక శరీరంలోని అంగాంగానికే ఇంత తేడా ఉన్నపుడు, పరాయి స్త్రీ కన్నబిడ్డల్ని-సవతి తల్లిగాగాక - సొంత తల్లిగా సాకగలుగుతున్నా ననుకోవడం నీ ఆత్మ వంచన. అలా లోకాన్నీ, అతగాణ్ణీ నమ్మించాలనుకోవటం - (నమ్మిస్తున్నావనుకో).. అది నీ కీర్తి కండూతి! పిచ్చి సిద్ధాంతాలు పెట్టుకుని లోలోపల ద్వేషంతో నీ జీవితాన్నీ, వాళ్ళ జీవితాల్నీ పాడు చేసుకోకు. సవతి తల్లిగానే వుండు. లోకం అనుకుంటే అనుకోనీ. వాళ్ళిద్దరినీ దూరంగా పడుకోబెట్టు. వాళ్ళూ కాస్త చనువు తగ్గించుకుంటారు..వాళ్ళకు వాళ్ళుగా పెరుగుతారు. ప్రేమగా చూడు. ద్వేషించకు. ఈ రోజు నుంచీ పిల్లలిద్దర్నీ నా దగ్గిర పడుకోబెట్టుకుంటాను. ఈ పది రోజుల్లో అలా అలవాటైతే, తర్వాత వేరుగా పడుకోబెట్టు!" అంటూ మందలించింది. ఏ డిగ్రీలూ, ఏ



మనస్తత్వ శాస్త్రాలూ, ఏ కథలూ,నవలలూ చదవని ఆమెలో-ఇంత అనుభవం, జీవితం పట్ల ఇలాంటి పరిశీలన వుండటం చూచి ఆశ్చర్యపోయింది విజయ. ఆమె వున్న పది రోజులూ పిల్లల్ని ఆమె గదిలో పడుకోబెట్టింది నిజమే..కానీ అన్ని కబుర్లు చెప్పిన ఆమెలో, తన కూతురు సుఖానికి ఈ పిల్లలిద్దరూ అడ్డు-వస్తున్నారన్న కోపం పుష్కలంగా వుంది! పిల్లల్ని దగ్గర పడుకోబెట్టుకొని, అస్తమానూ వాళ్ళని "దిక్కుమాలిన పిల్లలు" అంటూ తిట్టడం మొట్టడం ప్రారంభించింది! పిల్లలుకూడా ఆమె దెబ్బలకు హడలిపోయారు.విజయను తల్లిగా అంగీకరించినా, ఆమె తల్లిని అమ్మమ్మగా అంగీకరించలేక పోయారు. వెనకవున్న ఆయాకంటే చెడ్డదన్న అభిప్రాయం కలిగింది.

ఈ పదిరోజులూ విజయ ప్రాణం హాయిగా వుంది! మాధవరావుతో ఇక జన్మలో మరి దొరకదేమో నన్నంత ఆరాటంగా హాయి ననుభవించింది. విజయలో మళ్ళీ ఉత్సాహం, పిల్లలపట్ల ప్రేమా వచ్చాయి.

మాధవరావుకు మాత్రం పిల్లలపట్ల విజయ తల్లి చూపిస్తున్న అనాదరణ అసహ్యాన్ని కలిగించింది. అందుకే పదిరోజుల

తర్వాత. ఆమె ఊరికి వెళతానంటే అడ్డు చెప్పలేదతగాడు....ఆమె వెళ్ళిపోయింది.

విజయకు తిరిగి మామూలు సమస్య ఎదురైంది!

"ఛీ. అమ్మమ్మ ఏం మంచిది కాదు. మమ్మల్ని కొట్టింది. తిట్టింది....మేం నీ దగ్గరే పడుకుంటాం అమ్మా! మరెప్పుడూ వేరుగా పడుకోం!" అంటూ మాధవరావు ముందే చెప్పారు పిల్లలు! ఇక ఆనేందుకేముంది!

"తప్పకుండా! మీ కంటే ఎక్కువేమిటి!" అన్నాడు మాధవరావు. విజయ పెదవులు యాంత్రికంగా ఉచ్ఛరించాయా మాటలు!

ఓసారు సుఖమూ, ఓరకమైన హాయీ అలవాటయ్యాక, శరీరమూ, మనస్సూ - ఆ హాయిని వదలుకోవటానికి సుతరామూ ఇష్టపడవు.

విజయ పరిస్థితి అలాగే వుంది!

ఎన్ని నగలున్నా, ఎంత ఐశ్వర్యం వున్నా, రెండో పెళ్ళి చేసుకొన్న మగవారి భార్యలు....చాలామంది ఎందుకలా అసంతృప్తి పడతారో, ఏ పరిస్థితుల్లో కాలుజారుతారో కొంతవరకూ అవగాహనకు వస్తోంది.

ఇది శాశ్వతమైన సమస్య! ఇక ఈ పిల్లలిద్దరికీ పెళ్ళైపోతే తప్ప తనకు వీళ్ళ నుంచి విముక్తి లేదు! కానీ పెళ్ళిళ్లెప్పుడు మరో [illegible] అందాకా తనీ ఆత్మవంచనతో, పరవంచనతో కుమిలిపోవలసినదేనా?

అసలీ పిల్లలిద్దరూ తల్లితో పాటు చనిపోయి వుంటే ఎంత బావుండేది!

ఇప్పుడే తనకు వీళ్ళంటే అసహ్యంగా వుంది! రేపొద్దున తనకంటూ పిల్లలంటూ పుడితే....ఆతేడా స్పష్టంగా లోకానికి తెలిసిపోతుందేమో!

ఈ పిల్లలు చచ్చినా బావుంటుం! ఏ రోగాలో వచ్చి, నింద తనమీద లేకుండా పోతుంది' విజయలోని భూతం రోజు...జూకా అలా కొన్ని వేలమార్లు జపిస్తోంది ...ల్లిద్దరి మరణాన్ని గురించి....

ఆ రోజు....

మామూలుగానే సాయంత్రం వేళ, పను...న్న తెముల్చుకుని భర్త, పిల్లలకోసం ...రుచూస్తోంది విజయ. టైం దాటి...తోంది గానీ స్కూటర్ రాలేదు....ఏదో ...యం...శంక ఆవరిస్తున్నాయామెను....

తెల్లటి బట్టల్లో వున్న హాస్పిటల్ వార్డ్ ...య్ ఒకడు సైకిలుమీద వచ్చాడు.

"మీరేనా విజయగారు....మాధవరావు ...రికీ, పిల్లలకూ యాక్సిడెంటయింది. ...స్పిటల్లో వున్నారు....మీరు వెంటనే ...వాలి....రిక్షాపిల్చుకువచ్చాను" అన్నాడు. ...జయకు మతి పోయినట్లనిపించింది....

హాస్పిటల్ కు వెళ్ళాక తెలిసింది. ...స్కూటర్ మీద వస్తున్న మాధవరావుకూ, ...ల్లలకూ లారీ డాష్ ఇచ్చింది...ఉమ ...క్కడికక్కడే మరణించింది. రమ ...మాలో వుంది. కొద్దిపాటి గాయాలు ...లా యామెకు. మాధవరావుకూ కొద్దిగా ...సకుపోయాయి కాళ్ళూ చేతులు....

తను అస్తమానూ పిల్లలు మరణించా...కోరుకున్న కోర్కె ఇంత కర్కశంగా ...వేరిందా? తనెంత కిరాతకురాలు! ...రాయి తల్లికన్న బిడ్డల చావు కోరటానికి ...న కెలాటి హక్కు వుంది? రేపొద్దున ...నకు బిడ్డలు కలిగి—తను చనిపోతే, ...న బిడ్డలు భూమ్మీద బ్రతికే అర్హత ...ల్పోతారా? తను మాధవరావునూ, ...కాన్నీ, పిల్లలనూ తన నటనతో ...మ్మించగలుగుతోంది గానీ, తన మనసుకు ...మాధానం చెప్పుకోగలుగుతోందా? రమ, ...మల తల్లి ఆత్మంటూ వుంటే—ఆ ...త్మ ముందు మోకరిల్లి తను పిల్లలను ...నస్ఫూర్తిగా ప్రేమించానని చెప్పుకో...ందా?

"మీరు పాపను చూస్తారా?" అంది ...క్టర్. విజయ మండుతున్న మనసును అదుపులో పెట్టుకుంటూ ఉమ కళేబరం వున్న గదిలో అడుగెట్టింది. ఒళ్ళంతా రక్తం ముద్దయిపోయింది కాబోలు. దుప్పటి కప్పివున్నారు. ముఖంమాత్రం అక్కడక్కడా గీరుకుపోయి వుంది!

తనమీద అత్యంత విశ్వాసం వుంచిన ఈ పిల్లలకు తనిచ్చిందేమిటి? మరణించాలన్న దీవెన!

విజయ స్పృహతప్పి పడిపోయింది! ఆమెకు లీలగా అందరూ అనుకుంటున్న మాటలు వినిపిస్తున్నాయి!

"ఎక్కడా ఇలాటి స్త్రీని చూడమండీ! సవతితల్లి అయినా పిల్లలను అంత ప్రాణాధికంగా చూసుకొంది! మాధవరావు కంటే, ఈమె ఈ షాక్ నుంచి కోలుకోలేదనిపిస్తోంది!"

తనా పొగడ్తలకు అర్హురాలేనా? ఊహూఁ! తను సవతితల్లే! తను యుగయుగాల సవతి తల్లులకూ ప్రతినిధే గానీ, అతీతురాలేం కాదు!

"ఈమెను ఇంటికి తీసుకెళ్లండి." మాధవరావుతో ఎవరో డాక్టర్ అంటున్నాడు.

ఉమ చనిపోయింది.


రమ "కోమా"లోనుంచి కోలుకొందే గానీ, జ్వరమూ, పలవరింతలూ తగ్గలేదు. హాస్పిటల్లోనే వుంచితే, ఆ పాప హాస్పిటల్ వాతావరణంతో—తన తల్లి హాస్పిటల్లో చనిపోయిందన్న స్మృతులతో మరింతగా పలవరిస్తోంది!

"పాపను ఇంటిదగ్గరే వుంచటం మంచిది." అన్నాడు డాక్టర్.

విజయకూడా అదే మంచిదనిపించింది.

ఉమ మరణంతో—ఏర్పడిన వెలితి, తన పాడు కోర్కె అస్తమానూ ఆమెను వెంటాడి వేధిస్తున్నాయి. తను తన బాధ ఎవరితో చెప్పుకుంటుంది? మాధవరావుతో చెప్పుకుని, వంచకిగా నిరూపించుకోలేదు! రాత్రివేళల రమ, ఉమను గురించి, పని

# శుభ ములిస్తుంది మీకు దీపావళి
# టిఐ ఇస్తోంది మేటి రత్నావళి






బలిష్ఠమైనది, అతి వేగమైనది -
**హెర్క్యులస్**

సునాయాసంగా త్రొక్కడానికి -
**బిఎస్ఏ**

బహుతేలికైనది -
**ఫిలిప్స్**

నేటి యువ తరానికి అనువైనది -
**బిఎస్ఏ-ఎస్ఎల్ఆర్**

HERCULES
PHILLIPS
BSA

టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు-600053.

TIC/7694

పోయిన తల్లినిగురించీ, కలవరిస్తోంది గానీ నిద్ర లేవటంలేదు. కానీ ఆ టైంలో మాధవరావూ, తనూ స్వేచ్ఛగా వున్నామన్న భావం రావటంలేదు విజయకు .. ఏదో తప్పుచేశానన్న అనుభూతి నరనరాన్ని నలిపివేస్తోంది!

మూడురోజులుగా రమకు జ్వరం తీవ్రంగా వుంది. ఈ రోజు సాయంత్రం నుంచీ పరిస్థితి విషమించింది.

"అమ్మా! అమ్మా!" రమ గట్టిగా కేకలు వేసింది ఉలిక్కిపడ్తూ....

ఒక్కసారిగా విజయ త్రుళ్ళిపడింది ఆమె మనసులో కనిపిస్తున్న గతమంతా చెదిరిపోయింది....

"ఏమిటి రమా! ఏంకావాలమ్మా!" ఆర్ద్రమైన కంఠస్వరంతో రమ ముఖం మీదకు వంగి అడిగింది విజయ .... ఆమె హృదయమంతా పశ్చాత్తాపంతో రగులుకొని వుంది క్షణంలో.

"అమ్మ కావాలి.... అమ్మ.... అదుగో అమ్మ...." ఎక్కడో శూన్యంలోకి గాజు కళ్ళలాటి కళ్ళతో చూస్తూ అంది రమ...

"నేనేనమ్మా అమ్మను .... ఇక్కడే వున్నాగా!" విజయకు దుఃఖం పెల్లుబుకుతోంది!

"ఊహూ! మా అమ్మ... అదుగో అక్కడుంది. ఉమ కూడా అమ్మ దగ్గరే వుందదుగో! నే నూ అమ్మదగ్గరకు పోతాను!" ఏమేమిటో పిచ్చిగా మాట్లాడుతూరమ కాళ్ళూ చేతులూ గింజుకోవటం మొదలెట్టింది

"రమా? నేను ఓడిపోయాను తల్లీ! సవతి తల్లిగానే మిగిలిపోయాను. నా ఆలోచనలు ఆచరణలో పెట్టలేక పోయాను." రమ మంచంకేసి పిచ్చిగా తలబాదుకుంటూ ఏడుస్తోంది విజయ.

అప్పుడే లోపలికి వచ్చిన మాధవరావు, మూర్తి, అతగాడి తల్లి, డాక్టరుగారూ, ఈ దృశ్యం చూచి, క్షణకాలం నిశ్చేష్టులయ్యారు, మాధవరావే ఆ స్థితినుంచి త్వరగా తేరుకుని, విజయను పొదివి పట్టుకున్నాడు.

"అమ్మ...అమ్మ...."ఏదో మాట్లాడుతూనే ప్రాణాలు విడిచింది రమ.

"నేను ఓడిపోయాను. పిల్లల్ని చంపేశాను!" వెర్రిగా వెక్కిళ్ళు పెడుతూ ఏడుస్తున్న విజయను ఓదార్చుతూ అన్నాడు మాధవరావు "నువ్వేం చేస్తావు విజయా! కన్నతల్లికన్నా ఎక్కువగా చూశావు పిల్లల్ని! కన్న తల్లిని మరపించావు. చివరిక్షణంలో కూడా "అమ్మ అమ్మ" అంటూనే నీతో ఏదో చెబుతూనే ప్రాణం విడిచింది రమ. కానీ ఆయుష్షేలేదు! మన మేం చేస్తాం? ప్రతి సవతితల్లీ నీ నుంచి ఓర్పు నేర్చుకోవాలి! ప్రతి సవతితల్లికీ మమతను నేర్పే మార్గదర్శకురాలివి నువ్వు! నువ్వు ఓడిపోలేదు. విధి ఓడిపోయింది నీ ముందు. ఊరుకో! ఏడవకు!"

విజయ హృదయంమీద మాత్రం ఆ మాటలు సమ్మెటపోట్లులా తగిలాయి. మౌనంగా ఎవరికీ చెప్పుకోలేని మూగ బాధతో, నిష్కృతిలేని పాప భారంతో, పరాజితనన్న భావంతో, ఎగసిఎగసి పడుతోందామె హృదయం

★★★


నాటికీ నేటికీ మహోన్నతమైన నవలగా నిలచి పాఠకుల హృదయాలు కదిలించిన

కీ॥ శే॥ గోపీచంద్ రచన

అసమర్థుని జీవయాత్ర

ప్రేక్షకులకు మరువరాని అనుభూతినందించేందుకు ఇప్పుడు నాటకంగా....

నాటకీకరణ: రమేష్

నటీనటవర్గం: కుమారి పద్మ, శ్రీ పి. యం. రావు, శ్రీ జి. రాజారావు, శ్రీ ఆనంద్, శ్రీ బలదేవ్‌సింగ్, శ్రీ వి. పూర్ణచంద్రరావు, శ్రీ పల్లమర్రి ఠాగూర్, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ అచ్యుతరాం ప్రసాద్, శ్రీ ప్రసాద్

దర్శకత్వం: శ్రీ దివి వెంకట్రామయ్య

పర్యవేక్షణ: శ్రీ టి. లెనిన్‌బాబు

నిర్వహణ: శ్రీ ఎ. సత్యం, శ్రీ కొల్లుకుదురు రాజశేఖరరెడ్డి

ప్రదర్శన: హైదరాబాదు, రవీంద్రభారతిలో....త్వరలో

గోపీచంద్ ఆర్ట్స్

హైద్రాబాద్ - 29